

తెలంగాణ త్యాగధనులు, ద్రోహులకు మధ్య జరుగుతున్న పోటీ

- రాష్ట్ర గమనాన్ని మార్చేవి ఎమ్మెల్సీ ఎన్నికలు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

- వివరాలు 8లో..



మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

REQUIRED THE FOLLOWING STAFF

PRE-PRIMARY TEACHERS (Montessiori Trained)

PRIMARY TEACHERS (All Subjects, Fluency In English)

A/c Campus **VISHWA VALLEY** THE SCHOOL

Jawhar Nagar Colony, New Bridge, Waddepally, **HNK @ 9951190103**

WANTED TEACHERS

Wanted High School : Telugu

Primary Teachers and Pre-Primary Teachers

P.E.Ts also Wanted

Date of Interview: 20-05-2024

CHAITANYA MODEL HIGH SCHOOL

Bhupalpally Road, PARKAL.

Cell: 7337069698

టీఎస్‌కి బదులు టీజీగా మార్పు

ఉత్తర్వులు పాటించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, మే 18 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఉత్తర్వులను సవరించి టీఎస్‌కి బదులుగా టీజీ అని మార్చాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు, పీఎస్‌యూ, ప్రభుత్వరంగ సంస్థలు, ఏజెన్సీలు పేర్లలో టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్‌గా సూచించే టీఎస్ స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు వివరించారు. రాష్ట్రప్రభుత్వ ఉత్వర్వుల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, పీఎస్‌యూలు, ఏజెన్సీల పేర్ల ముందు టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని ఆదేశించారు. ఉదాహరణకు టీఎస్ ఎన్పీడీసీఎల్ పేరును ఇక నుంచి టీజీఎన్పీడీసీఎల్‌గాను, టీఎస్ ఆర్టీసీని టీజీ ఆర్టీసీగా మార్చాలని అన్ని ప్రభుత్వశాఖల అధికారులకు శనివారం ఉత్వర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్ని ఇకపై వాటి పేర్లను టీజీతో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలని సూచించారు. లేటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్‌సైట్లు, ఆన్‌లైన్‌ప్లాట్‌ఫాంలు, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్వర్వుల మేరకు తీసుకున్న చర్యలపై ఈనెల 25వ తేదీలోపు అన్నిశాఖల అధికారులు నివేదికలు పంపాలని ఆయన కోరారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ప్రాంతీయ కార్యాలయం : ఎన్‌జీజీఓస్ కాలనీ, రోడ్, పాత బస్‌డిపో సమీపమున, రాంనగర్, హనుమకొండ-506001

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నం.54 ఆఫ్ 2002) క్రింద బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తుల అమ్మకం. బ్యాంక్ బకాయిలు క్రింద దిగువ వివరించిన విధంగా వడ్డీ మరియు వ్యయాలు చెల్లించుటలో విఫలమైన వారి నుండి బకాయిలు వసూలు కొరకు "ఎక్కడ ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అది" ప్రాతిపదికన దానిని విక్రయించు హక్కుతో పాటు దిగువ రుణ ఖాతాలో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన ప్రకటనకు అనుగుణంగా దిగువ ఆస్తిని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు సదరు ఆస్తి/లు అమ్మకం ద్వారా బ్యాంక్ బకాయిలు వసూలు కొరకు ప్రతిపాదిస్తున్నారు. వెబ్‌పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi) వద్ద ఏర్పాటు చేయబడిన ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా దిగువ సంతకందారుచే అమ్మకం నిర్వహించబడును.

హన్మకొండ శాఖ

క్ర. సం.	రుణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేరు మరియు చిరునామా	స్వాధీనతా విధానం & స్థిరాస్తుల వివరణ	బకాయి మొత్తం	రిజర్వు ధర (రూ.)	బయానా దాఖలుకు చివరి తేది & సమయం	ఇ-వేలం తేది మరియు సమయం
1	శ్రీ అనిశెట్టి వేణు(రుణగ్రహీత), తండ్రి కృష్ణయ్య, ఇ.నం.19-5-141/2, రంగసాయిపేట్, రాములువారి వీధి, వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506005.	శ్రీ అనిశెట్టి వేణు పేరునగల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుల యొక్క ప్రతీ అంతస్తులో 578.50 చ.గల అర్సీసీ ప్లింత్ ఏరియాతో 625 చ.గల మొత్తం ప్లాట్ ఏరియాతో వరంగల్, రంగసాయిపేట్, సాగర వీధి వద్ద గల ఇ.నం.19-5-141/2 గల నివాసిత భవనం యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: మున్సిపల్ రోడ్, దక్షిణం: ఇతరుల ఇల్లు, తూర్పు: కృష్ణమూర్తి మరియు సోదరుల ఖాళీ ప్రదేశం, పశ్చిమం: 2వ పార్టీ ఇ.నం.19-5-141 & 141/ఏ.(లాంఛన ప్రాయ స్వాధీనం)	30.04.2024 నాటికి రూ. 3,85,562/- + తదుపరి వడ్డీ కాంట్రాక్చువల్ రేటు వంతున మరియు రెస్ట్‌లతో పాటు ఖర్చులు, చార్జీలు వగైరా.	రూ. 70,94,950/- బయానా: రూ. 7,09,495/- బిడ్ పెరుగుదల మొత్తం : రూ. 50,000/- 10 ని.ల ఆటో విస్తరణతో	09-06-2024 సా. 4.00 గం.ల వరకు	11-06-2024 (మంగళవారం) ఉ.11.00 గం.ల నుండి మ.1.00 గం.ల మధ్య
2	1) శ్రీ వక్కల యాదగిరి (రుణగ్రహీత), తండ్రి కొమరయ్య, డి.నం.3-7, షాపురం గ్రామం, సంగం మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310. 2) శ్రీమతి వక్కల భాగ్యమ్మ (తనఖాదారు/హామీదారు) భర్త శ్రీ వక్కల యాదగిరి డి.నం.3-7, షాపురం గ్రామం, సంగం మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310. 3) శ్రీ వక్కల చిరంజీవి (హామీదారు), తండ్రి వక్కల యాదగిరి, డి.నం.3-7, షాపురం గ్రామం, సంగం మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310. టిన్ 503203.	శ్రీమతి వక్కల భాగ్యమ్మ, భర్త వక్కల యాదగిరి పేరునగల మొత్తం 1210 చ.గల విస్తీర్ణ భూమి, తెలంగాణ - 506310, వరంగల్ జిల్లా, సంగం మండలం, షాపూర్ గ్రామం, ఇ.నం.3-7 గల నివాసిత భవనం యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: శ్రీ కె లచ్చిరెడ్డి ఇల్లు మరియు ఖాళీ ప్రదేశం, దక్షిణం: గావిచెర్ల నుండి నెక్కొండ రోడ్డు, తూర్పు: వల్లాల బుచ్చయ్య భూమి, పశ్చిమం: దాత భూమి. SARFAESI చట్టం సెక్షన్14 క్రింద వారెంట్ అందుబాటులో ఉంది: CRL M.P.No.33 OF 2024	04.10.2023 నాటికి రూ. 33,87,769/- + తదుపరి వడ్డీ కాంట్రాక్చువల్ రేటు వంతున మరియు రెస్ట్‌లతో పాటు ఖర్చులు, చార్జీలు వగైరా.	రూ. 44,93,000/- బయానా: రూ. 4,49,300/- బిడ్ పెరుగుదల మొత్తం : రూ. 50,000/- 10 ని.ల ఆటో విస్తరణతో	09-06-2024 సా. 4.00 గం.ల వరకు	11-06-2024 (మంగళవారం) ఉ.11.00 గం.ల నుండి మ.1.00 గం.ల మధ్య
3	1) మెసర్స్ సుముఖ ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత), ప్రస్తుతం దీని ప్రాతినిధ్యం వహించు యజమాని శ్రీమతి పోలు రమాదేవి, డి.నం. 15-10-232/2, పోతన వీధి, రామన్నపేట్, వరంగల్ సిటీ ఉజిల్లా, తెలంగాణ రాష్ట్రం-506002. 2. శ్రీమతి పోలు రమాదేవి (రుణగ్రహీత/తనఖాదారు), భర్త.కృష్ణమూర్తి, డి.నం. 2-12-278/ఏ, కెయుసి 2వ గేటుకు ఎదురుగా, విద్యారణ్యపురి, హన్మకొండ, వరంగల్ అర్బన్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506001. 3. శ్రీ పోలు కృష్ణ మూర్తి (హామీదారు), తండ్రి రాంచందర్, ఆర్/ఓ. 2-12-278/ఏ, కెయుసి 2వ గేటుకు ఎదురుగా, విద్యారణ్యపురి, హన్మకొండ, వరంగల్ అర్బన్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506001.	శ్రీమతి పోలు రమాదేవి భర్త.కృష్ణమూర్తి, పేరునగల ఉమ్మడి సబ్-రిజిస్ట్రార్ వరంగల్ (అర్బన్) మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధులలో గల గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ దాని పరిధులలో వరంగల్ అర్బన్ జిల్లా, ధర్మసాగర్ మండలం, రాంపూర్ గ్రామం వద్ద గల స.నం.596లో 480 చ.గ.లు.ఖాళీ విస్తీర్ణం భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : అమృత య్యకు చెందిన వ్యవసాయ భూమి మరియు 30 అ.ల వెడల్పు రోడ్, దక్షిణం : శ్రీ పోలు కృష్ణమూర్తి దాత యొక్క వ్యవసాయ భూమి, తూర్పు : శ్రీ పోలు కృష్ణమూర్తి దాత యొక్క వ్యవసాయ భూమి, పశ్చిమం : శ్రీ పోలు కృష్ణ మూర్తి దాత యొక్క వ్యవసాయ భూమి, (లాంఛన ప్రాయ స్వాధీనం)	30.04.2024 నాటికి రూ. 5,98,167/- + తదుపరి వడ్డీ వద్ద కాంట్రాక్చువల్ రేటు వంతున మరియు రెస్ట్‌లతో పాటు ఖర్చులు, చార్జీలు వగైరా.	రూ. 41,04,000/- బయానా: రూ. 4,10,400/- బిడ్ పెరుగుదల మొత్తం : రూ. 50,000/- 10 ని.ల ఆటో విస్తరణతో	23.06.2024 సా. 4.00 గం.ల వరకు	25.06.2024 (మంగళవారం) ఉ.11.00 గం.ల నుండి మ.1.00 గం.ల మధ్య
4	1) మెసర్స్ నర్సింహ పౌల్ట్రీ ఫామ్ మరియు ఫీడ్ (రుణగ్రహీత), ప్రాతినిధ్యం వహించు దీని యజమాని: రావుల నరసయ్య, డోర్ నం.1-192 గవిచెర్ల, సంగెం మండలం, వరంగల్ రూరల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310. 2) శ్రీ రావుల నరసయ్య (రుణగ్రహీత/తనఖాదారు), తండ్రి రాములు, నివాసం1-192 గవిచెర్ల, సంగెం మండలం, వరంగల్ రూరల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310. 3) శ్రీమతి రావుల సుగుణమ్మ (హామీదారు/ తనఖాదారు), భర్త రావుల నరసయ్య, నివాసం 1-192 గవిచెర్ల, సంగెం మండలం, వరంగల్ రూరల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310. 4) శ్రీ రావుల రామకృష్ణ (హామీదారు), తండ్రి రావుల నరసయ్య, నివాసం1-192 గవిచెర్ల, సంగెం మండలం, వరంగల్ రూరల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506310. 5) శ్రీ జినుకల సమ్మయ్య (హామీదారు/ తనఖాదారు), తండ్రి మల్లయ్య, నివాసం 5-38, లక్ష్మీపల్లి, రామవరం గ్రామం, వరంగల్ మండలం, వరంగల్ రూరల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-506331	తెలంగాణ రాష్ట్రం యొక్క వరంగల్ జిల్లా, పిన్‌కోడ్ :506310 సంగెం మండలం, గవిచెర్ల గ్రామం వద్దగల 1071 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 194 చ.గ.ల భూమి మొత్తం గల ఇ.నం.1-156 తో కూడిన ఎమ్‌టి రూఫ్ నివాసిత భవనం యావత్తు. (తనఖాదారు-శ్రీమతి రావుల సుగుణమ్మ, భర్త రావుల నర్సయ్య), సరిహద్దులు ఉత్తరం: శ్రీ రావుల నర్సయ్య ఇల్లు, దక్షిణం: 12 అడుగుల రోడ్డు, తూర్పు: శ్రీ రావుల నర్సయ్య ఇల్లు, పశ్చిమం: శ్రీ రావుల రామచంద్రు ఇల్లు. SARFAESI చట్టంలోని సెక్షన్14 క్రింద వారెంట్ అందుబాటులో ఉంది: CRL. M.P.No.31 OF 2024	08.01.2024 నాటికి రూ. 48,33,726/- + తదుపరి వడ్డీ మరియు కాంట్రాక్చువల్ రేటు వంతున ఖర్చులు, చార్జీలు వగైరా.	రూ. 11,84,650/- బయానా: రూ. 1,18,465/- బిడ్ పెరుగుదల మొత్తం : రూ. 50,000/- 10 ని.ల ఆటో విస్తరణతో	23.06.2024 సా. 4.00 గం.ల వరకు	25.06.2024 (మంగళవారం) ఉ.11.00 గం.ల నుండి మ.1.00 గం.ల మధ్య

ఖాతా వివరాలు : ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఖాతా పేరు : SARFAESI సెల్ పార్కింగ్ అకౌంట్, ఖాతా నం. 01730113035001, IFSC కోడ్: IOBA0000173. కాగోరు టెండరుదారులు అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఆఫీసు పని వేళలలో సంప్ర. ఫోన్ : 0870-2577083 , మొబైల్ నం. 9340503248

* చట్టబద్ధమైన బకాయిల కంటే బ్యాంకు బకాయిలకు ప్రాధాన్యత కలదు & స్థానిక సెల్ఫ్ గవర్నమెంట్ యొక్క బకాయి మొత్తాలు రూ. లేవు. (ఆస్తి పన్ను, నీటి కొళాయిలు, విద్యుత్ బిల్లులు మొదలైనవి) నియమాలు మరియు నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auction/home/ibapi (సర్వీసు ప్రొవైడర్ యొక్క ఇ-వేలం వెబ్ పోర్టల్) బ్యాంకు ఆమోదిత సర్వీసు ప్రొవైడర్ M/s. MSTC Ltd. 225-c, A.J.C. బోసురోడ్, కలకత్తా-700020. సంప్రదించు నం. 033-22901004, https://www.ibapi.in; https://www.mstcecommerce.com/auction/home/ibapi

ప్రదేశము : వరంగల్, తేది : 17.05.2024 — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

WANTED

PRINCIPAL & FACULTY

Faculty for U.G. Courses:

Maths, Physics, Chemistry, Data Structure, Geology, Botany, Zoology,Computers, Food & Nurician, Quality Control, Commerce, English, Sanskrit, Telugu and Competetive Examination Faculty

Faculty for P.G. Courses: M.A (English), M. Sc (Maths), M.Com., M.S.W

Wanted Admn. Officer, Accounts Officer & Telecallers

Attend Walk Interview along with Original Certificates on 19th May 2024. (Between 10.00am to 5.00 pm)

GOUTHAM DEGREE & PG COLLEGE

Affiliated to Kakatiya University

Website: gouthamcollegeswgl.com, Email: gouthamdegreecollegehnk@gmail.com

H. No. 55-1-197 (New) Bheemaram, (Beside SVS Institutions) Hanumakonda.

WANTED Mandal wise PRO'S

Ph: 9963591118, 6309591118

WANTED

FEMALE INCHARGE cum English Faculty who can handle Primary Section in

PRADEEP HIGH SCHOOL English Medium.

Kapuwada, Hanamkonda.

Cont : 9849188181

WANTED

Teaching Staff: HIGH SCHOOL : TELUGU, HINDI, BIOLOGY, SOCIAL

PRIMARY : HINDI, ENGLISH, SOCIAL

PRE-PRIMARY : MOTHER TEACHER

Non-Teaching Staff: ACCOUNTANT, COMPUTER OPERATOR

Candidates must have atleast 5 years experience. Interested candidates may attend interview and demo along with your original certificates on 20th May 2024 from 9:00 a.m. to 1:00 p.m.

Venue: **ARYABHATTA HIGH SCHOOL**

Nakkalagutta, Hanamkonda.

ESTD:2007

Contact: 9701418430, 7997996510, 7997996511

WANTED TEACHERS

LITTLE FLOWER, a reputed residential school requires the following posts for the Academic year 2024 - 2025

TEACHING

Candidates, with depth of Subject Knowledge, proficiency in English with Smart Communication skills required for

High School : ✦ Maths ✦ Physics ✦ Chemistry ✦ Biology ✦ Social ✦ Telugu ✦ English ✦ Hindi

Middle School : ✦ Telugu ✦ English ✦ Maths ✦ Hindi ✦ EVs ✦ Computer

Pre-Primary : ✦ Trained & Experienced female Teachers

IIT Foundation : ✦ Maths ✦ Physics ✦ Chemistry

NON -TEACHING

Other Staff : P.E.T.s, Wardens, Receptionsit, Cook, Asst. Cook, Aayas, Watchmen, Attenders, Driver & Cleaners

Demo & Interview : 20-05-2024 and 22-05-2024

Time : 10.00 am to 1.00 pm Venue : School Campus

LITTLE FLOWER HIGH SCHOOL

Kantayapalam Road, Thorrur, Dist : Mahaboobabad

Cell : 9959433394, 9494035557

శివాని విద్యాసంస్థలు

హనుమకొండ - వరంగల్

✆ 6281938394

EAPCET MAY - 2024

Enormous Efforts.. Phenomenal Results

3854 RANK G. VARSHITHA H.T.No : 2413H03017

4036 CH. SADWIKA

4218 N. PRADEEP

5731 V. ASWITHA

6316 K. SRIJA · 7132 T. SRIKANTH · 8917 D. SWETHA · 9080 T. GNANESH · 9732 A. NISSY · 9813 R. THIRUPATHI · 10668 V. RISHITA PRIYA

12011 T. SHRUTHI · 12559 A. AKHIL · 12661 G. SANGEETHA · 12994 M. JASHWANTH · 13879 S. SRAVANTHI · 13894 O. RAMESH · 14215 K. RAVALIKA

15208 P. AKSAYA · 16005 R. SHIVA PRASAD · 16006 MOHMAMAD RIYAZ · 16290 B. BUNNY · 16851 D. SANJAY KUMAR · 17705 B. VENNELA · 17797 G. CHANDANA

ఈ విజయానికి కారణమైన అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ధన్యవాదములు.

✦ BALASAMUDRAM ✦ ASHOK COLONY ✦ BHEEMARAM ✦ SADANANDA COLONY ✦ HANUMAKONDA.

వరంగల్ & హన్మకొండ.

✆ 6281938394 (B), 8977192728 (G)

నేటి EAPCETలోనే కాదు, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో కూడా కృష్ణవేణి విద్యార్థులు...

అధిగమిస్తున్నారు! అద్భుత విజయాలు సాధిస్తున్నారు!!

కృష్ణవేణి

TELANGANA EAPCET - 2024

STATE 162 RANK — N.BHARATH TEJA, H.T. No. 2412H01006

STATE 862 RANK — CH.BHARATH VAMSI, H.T. No. 2411H01249

STATE 1260 RANK — K.SWATHI, H.T. No. 2411H01127

STATE 1352 RANK — Y GEETHIKA SRI, H.T. No. 2413J01075

STATE 4158 RANK — A.INDU, H.T. No. 2412H01126

STATE 4380 RANK — MD MAHEK TABASSUM, H.T. No. 2423A02907

STATE 5327 RANK — N PRAVALLIKA, H.T. No. 2413H03029

STATE 5788 RANK — CH.LAKSHMI, H.T. No. 2412H01078

STATE 6686 RANK — T KOMALI, H.T. No. 2412H06011

STATE 7021 RANK — Y.UMESH CHANDRAN, H.T. No. 2423H04067

STATE 7045 RANK — V.SRIHITHA, H.T. No. 2412H05271

STATE 7484 RANK — G.SAI SAINIKA, H.T. No. 2412H02076

STATE 7657 RANK — P.NAVADEEP, H.T. No. 2422K02179

STATE 7928 RANK — K HARI PRIYA, H.T. No. 2413K02123

STATE 8087 RANK — B.MERSI, H.T. No. 2412H03047

STATE 8108 RANK — T VARSHA, H.T. No. 2425R01177

STATE 8967 RANK — K.AASHRITHA, H.T. No. 2412H05068

STATE 9762 RANK — G.DEEPTHI, H.T. No. 2421H05170

STATE 9828 RANK — V DEVI PRIYA, H.T. No. 2421J02026

STATE 9981 RANK — B GANESH, H.T. No. 2424R01189

NEET లాంగ్‌టర్మ్ అడ్మిషన్ల కొరకు సంప్రదించగలరు.

JEE (Main) - 2024

All India 66 RANK — N Jashwanth, App. No. 240310515232

All India 73 RANK — D Soniya, App. No. 240310702592

All India 83 RANK — S Prabhas, App. No. 240310376920

All India 199 RANK — K Sneha, App. No. 240310357863

All India 466 RANK — K Madhava Rao, App. No. 240310992241

All India 947 RANK — B Sai Kiran, App. No. 240310805922

All India 1083 RANK — M Nithin, App. No. 240311135635

All India 1357 RANK — B Ram Charan Tej, App. No. 240310356895

All India 1922 RANK — B Nithin, App. No. 240310334096

All India 2136 RANK — G Santhosh, App. No. 240310167809

All India 2196 RANK — N Navadeep, App. No. 240310379577

All India 2355 RANK — V Santhosh, App. No. 240310396741

తిరుగులేని ఎంపిక - విజేతల వేదిక

త్రివేణి టాలెంట్ స్కూల్

IIT & NEET Foundation

కొత్తగూడెం • ఖమ్మం • హైదరాబాద్

కృష్ణవేణి కాలేజి

- కొత్తగూడెం - 92469 45057
- మణుగూరు - 94418 16116
- పాల్వంచ - 92469 24743
- ఖమ్మం - 86861 47048
- హన్మకొండ - 97056 22299

ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన పరకాల వాసి

తెలంగాణ రాష్ట్ర కీర్తిని నలు దిశలా చాటిన చిరంజీవి



ఎవరెస్ట్ శిఖరంపై చిరంజీవి

పరకాల, మే 18: పరకాల పట్టణానికి చెందిన ఏకు చిరంజీవి ఎవరెస్ట్ శిఖరాన్ని శుక్రవారం అధిరోహించారు. ఈ నెల 9న నేపాల్ దేశంలో అడుగుపెట్టి కాలినడకన ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ 8 రోజులు శ్రమించి ఈ నెల 17న ఉదయం 11.55 నిమిషాలకు ప్రపంచంలోనే ఎత్తైన శిఖరం ఎవరెస్ట్ బేస్ క్యాంపును చేరుకున్నారు. ప్రపంచ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఎవరెస్ట్ శిఖరం బేస్‌క్యాంప్ మీద సముద్రమట్టం 17వేల 598 అడుగులు (5వేల 364 మీటర్లు) ఎత్తులో తెలంగాణ తల్లి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా భరతమాత చిత్రపటంతోపాటు జాతీయజెండాను రెపరెపలాడించాడు. అదే విధంగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్, భగత్‌సింగ్‌ల చిత్రపటాలను సైతం ఆవిష్కరించి దేశ ఔన్నత్యాన్ని చాటారు. కాలినడక 130 కిలోమీటర్లు, 14 రోజులపాటు సాగిన ఈ సాహస ప్రయాణాన్ని కొనసాగించి దేశానికి తిరిగి రాబోతున్నారు. ఇంతకుముందు 2022లో దేశంలోని ఉత్తరాఖండ్, కేదార్ కంఠపర్వతం మీద 13500 అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి చిత్రపటాన్ని ఆవిష్కరించి నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరు నమోదు చేసిన ఘనత చిరంజీవికి ఉంది. ఈ సందర్భంగా చిరంజీవిని పలువురు అభినందించారు.

ఆది నుంచి వివాదాలే..

కేయూ వీసీ రమేశ్‌పై అవినీతి, అక్రమాల ఆరోపణలు

'ఆంధ్రజ్యోతి' కథనాలు, అకుట్ ఫిర్యాదుతో ప్రభుత్వం చర్యలు

యూనివర్సిటీ చరిత్రలోనే మొదటిసారిగా వీసీపై విజిలెన్స్ విచారణ



వరంగల్ ఎడ్యుకేషన్, మే 18: కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్రలోనే ఉపకులపతిపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణ చేపట్టడం మొదటిసారి కావడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలకు వీసీల నియామకం చేపడుతున్న క్రమంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్‌పై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. జూన్ 2021లో వీసీగా పదవి చేపట్టిన నాటి నుంచి ప్రొఫెసర్ రమేష్ వివాదాల సుడిగుండంలో చిక్కుకునే ఉన్నారు. అప్పట్లో ఆయన నియామకమే చర్చనీయాంశంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా అడ్డదారుల్లో అప్పటి ప్రభుత్వ పెద్దల సహకారంతో వీసీ పదవి పొందారని బాహాటంగానే విమర్శలు వెల్లువెత్తాయి. అప్పటి ఎమ్మెల్సీ, ప్రస్తుత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రమేయంతోనే రమేష్ కేయూ వీసీ అయ్యారని వర్సిటీలో ప్రచారం జోరుగానే సాగింది. ఇక కేయూలో భూముల అన్యాక్రాంతం, అధ్యాపకుల నియామకం, పీహెచ్‌డీ ప్రవేశాల్లో జరిగిన పలు అవకతవకలపై 'ఆంధ్రజ్యోతి'లో కథనాలు ప్రచురితం, అకుట్, తదితర అధ్యాపక సంఘాలు ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో శనివారం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం వీసీ రమష్‌పై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేయడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

వివాదాల సుడిగుండలోనే..

కేయూ వీసీగా ప్రొఫెసర్ టి.రమేష్ నియామకమైన నాటి నుంచి వివాదాల సుడిగుండలోనే చిక్కుకునే ఉన్నారు. ఆయన నియామకం మొదలుకొని పెన్షన్ ఫైల్ వరకు అన్నీ అవినీతి, అక్రమాల ఆరోపణలతోనే విమర్శలను ఎదుర్కొంటూ వస్తున్నారు. అక్రమంగా పదోన్నతి పొంది వీసీగా నియామకమైనట్లు వర్సిటీవర్గాలు ఆయన నియామకాన్నే వ్యతిరేకించాయి. జూన్ 2021న అప్పటి ప్రభుత్వ పెద్దల సహకారంతోనే వీసీగా నియమితులయ్యారని వర్సిటీ వర్గాలు మొదటి నుంచి ఆక్షేపిస్తూనే ఉన్నాయి. అప్పటి ఎమ్మెల్సీ, ప్రస్తుత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి దగ్గరైన రమేష్. ఆయన పైరవీతోనే వీసీ అయ్యారని బాహాటంగానే విమర్శలు వెల్లువెత్తాయి.

అవినీతి, అక్రమాల ఆరోపణలు

వీసీ రమేష్‌పై అకుట్‌తో పాటు పలు అధ్యాప సంఘాలు తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు చేస్తూనే వచ్చాయి. ఆయన అవినీతి, అక్రమాలపై ఆధారాలతో సహా పలుమార్లు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా 16మంది రిటైర్డ్ అధ్యాపకులను అడ్జంట్ ఫ్యాకల్టీగా నియమించి రూ.8లక్షలు ప్రభుత్వ ఖజానాకు నష్టం చేసినట్లు ఆరోపణలున్నాయి. కేయూ భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోకుండా కబ్జాదారులకు కొమ్ముకాసినట్లు విమర్శలున్నాయి. పాలకమండలి లేకుండానే అక్రమ ప్రమోషన్లకు పాల్పడ్డారని, పీహెచ్‌డీ ప్రవేశాల్లో సైతం వీసీ రమేష్ అవినీతికి పాల్పడినట్లు ఆయనపై ఆరోపణలు తీవ్రంగానే ఉన్నాయి. వీసీగా తన అనర్హత కేసును వాదించేందుకు సంబంధంలేని అడ్వకేట్‌కు లక్షల రూపాయలు ఇచ్చారని, యూనివర్సిటీలో స్టాండింగ్ కౌన్సిల్ ఉండగా అదనంగా మరో న్యాయవాదితో వకాలత్ చేయించి అదనంగా రూ.5లక్షలు చెల్లించన విమర్శలను ఆయన ఎదుర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ అక్రమ బదిలీలు, ప్రమోషన్లకు, పాలక పదవులు కట్టబెట్టి అవినీతికి పాల్పడినట్లు ఆయనపై ఆరోపణలున్నాయి.

గత ప్రభుత్వ పార్టీకి అనుకూలం

వీసీ రమేష్ గత పాలక ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీకి తొత్తుగా ఉంటూ ఆ పార్టీ పెద్దలు చెప్పిన పనులు చక్కబెట్టినట్లు సైతం విమర్శలు వెల్లువెత్తాయి. కేటీఆర్ చెప్పారని ఎమ్మెల్సీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు దగ్గరి బంధువైన ఖమ్మం పీజీ కళాశాలలో పనిచేస్తున్న రజిత అనే మహిళా లెక్చరర్‌ను హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాలకు బదిలీ చేశారనే విమర్శలున్నాయి. గత ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లోనే వర్సిటీ పాలన కొనసాగించినట్లు అధ్యాపక సంఘాలు బాహాటంగానే విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వంలో వీసీ రమేష్‌పై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడమే ఇందుకు నిదర్శనంగా అధ్యాపకవర్గాలు చెప్పుకుంటున్నాయి.

ఆంధ్రజ్యోతి కథనాలు, అకుట్ ఫిర్యాదుతో..

కేయూ వీసీ రమేష్ అవినీతి, అక్రమాలపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనాలతో పాటు అకుట్, ఇతర అధ్యాపక సంఘాల ఫిర్యాదుతో ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ఆంధ్రజ్యోతిలో మార్చి 23న 'అక్రమాలకు కేరాఫ్ కేరాఫ్ కేయూ', ఏప్రిల్ 6న 'కేయూ కబ్జాలపై చర్యలేవి', మే 17న(శుక్రవారం) ప్రచురితమైన 'కేయూ ప్రక్షాళన జరిగేనా' తదితర కథనాల నేపథ్యంలో ప్రభుత్వం ఇంటెలిజెన్స్ సమాచారం సేకరించింది. అలాగే వర్సిటీలోని అకుట్‌తో పాటు వివిధ అధ్యాపక సంఘాలు వీసీ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాడని ఫిర్యాదు చేయడంతో స్పందించిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. వీసీపై వస్తున్న అవినీతి, అక్రమాల ఆరోపణలపై విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాల్సిందిగా వెంకటేశం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇదిలా వుండగా, ఈ నెల 21న ఆయన పదవీకాలం ముగియనుండడం.. అంతలోనే ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించడం.. వర్సిటీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

విచారణను స్వాగతిస్తున్నా.. : వీసీ

వరంగల్ ఎడ్యుకేషన్, మే 18: కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా తనపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిని విజిలెన్స్ విచారణను స్వాగతిస్తున్నట్లు వీసీ ప్రొఫెసర్ టి. రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీసీగా మూడేళ్ల పదవీకాలంలో ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదని స్పష్టం చేశారు. నిరుపేద కుటుంబంలో జన్మించి ఇక్కడే విద్యనభ్యసించి 30 ఏళ్లకు పైగా పనిచేశానని పేర్కొన్నారు. వీసీగా ప్రతికూల పరిస్థితులను అధిగమించి వర్సిటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశానని తెలిపారు. తన కృషి ఫలితంగానే న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ వచ్చిందని తెలిపారు. జాతీయ స్థాయిలో వర్సిటీ హోదా, ప్రతిష్టను పెంపొందించినట్లు పేర్కొన్నారు. తన హయాంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌ను నిర్వహించామని తెలిపారు. సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన అన్ని రకాల బకాయిలు, అందాల్సిన సదుపాయాలు అందించానని పేర్కొన్నారు. యూనివర్సిటీ చరిత్రలోనే మొదటి సారిగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 507 మంది దినసరి, తాత్కాలిక ఉద్యోగులకు జీతాలు 4 నుంచి 5 రెట్లు పెంచామని తెలిపారు. వర్సిటీలో అధ్యాపకులు కొరత ఉన్నప్పటికీ 300 మందికిపైగా నిబంధనల మేరకు పీహెచ్‌డీలో ప్రవేశాలు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో తనపై కొందరు ఆరోపణలు చేయడంతో ప్రభుత్వం విచారణ కమిటీని నియమించి విచారణ చేపట్టగా పీహెచ్‌డీ ప్రవేశాలు నిబంధనల మేరకే పారదర్శకంగా జరిగాయని నివేదిక ప్రభుత్వానికి అందించిందని తెలిపారు. తన కాలంలో ఒక్క పర్మినెంట్ రిక్రూట్‌మెంట్ జరగలేదని స్పష్టం చేశారు. యూనివర్సిటీకి సంబంధించి ఒక్క గుంట భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడగలిగానని తెలిపారు. దొడ్డిదారిలో ప్రమోషన్లు పొందాలని, వర్సిటీ అభివృద్ధిని ఓర్వలేక, వర్సిటీ ప్రతిష్టను దిగజార్చే వ్యక్తులు, అక్రమంగా అడ్మిషన్లు కావాలని గగ్గోలు పెట్టిన వారు చేసిన ఫిర్యాదు మీద ప్రభుత్వం విజిలెన్స్ విచారణ చేపట్టడాన్ని తాను హర్షిస్తూ స్వాగతిస్తున్నానని వీసీ పేర్కొన్నారు.

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల
LOVE ME చిత్రంతో పునఃప్రారంభమవుతున్న థియేటర్స్



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES Through GANESH BHARI 9296509333

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,6.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్ 11.30am


NTR CINEMAS & RUSHIKESHWAR FILMS 9030161717, 9849076540

విజయవంతమైన 3వ వారం
BLOCKBUSTER HIT



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP



SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SHIVA SAI FILMS

విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS LLP

రూ.10లక్షల కోట్లతో వరంగల్ అభివృద్ధి

- రైల్వే వ్యాగన్ కోచ్, మెగాటెక్స్‌టైల్, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు
- రామప్పకు యునెస్కో గుర్తింపు
- రూ.500కోట్లతో రింగ్‌రోడ్డు నిర్మాణం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

హనుమకొండ టౌన్, మే18: వరంగల్ నుంచి బీజేపీ ఎంపీల ప్రాతినిథ్యం లేకున్నప్పటికీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వరంగల్ ఉమ్మడి జిల్లాకు రూ.10 లక్షల కోట్ల నిధులు కేటాయించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హంటర్‌రోడ్డులో శనివారం జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధ్యక్షతన జరిగిన ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాల ఆత్మీయ సమ్మేళనం, ఉమ్మడి జిల్లాలోని బీజేపీ మండల, డివిజన్ అధ్యక్షుల సమావేశాల్లో వేర్వేరుగా కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి రాకముందు 2,500 కిలోమీటర్ల మేరకే జాతీయ రహదారులుంటే.. ఈ 9 యేళ్లలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించిందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న దేశాన్ని.. మోదీ ప్రపంచంలోనే 5వ ఆర్థిక శక్తి మార్చాడని గుర్తుచేశారు. రామగుండంలో థర్మల్ ప్రాజెక్టును ఏర్పాటు చేసి విద్యుత్‌శక్తిని ఉత్పత్తి చేస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే మొట్టమొదటిగా రామప్పకు యునెస్కో గుర్తింపు రావడానికి మోదీ కృషి చేశారన్నారు. వేయిస్తంభాల గుడి కల్యాణ మండప పనులను పునరుద్ధరించామన్నారు. దేశంలో 7 మెగా టెక్స్‌టైల్స్ ఉంటే.. ప్రధాని మోదీని ఒప్పించి అందులో ఒకటి వరంగల్‌కు తీసుకు వచ్చామన్నారు. రైల్వే వ్యాగన్‌నుకు శంకుస్థాపన చేసుకొని పనులను వేగవంతంగా చేసుకుంటు న్నామన్నారు. మెనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్టికల్ 370ని రద్దు చేశామన్నారు. ధర్మం కోసం, గౌరవం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని, మోదీ ద్వారా దేశానికి గౌరవం దక్కిందన్నారు. మొదటి సారి అధికారంలోకి వచ్చినప్పుడు 270, రెండోసారి 307 సీట్లు వచ్చాయని, మూడోసారి 400 సీట్లలో బీజేపీ విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానిగా మళ్లీ మోదీ బాధ్యతలు చేపట్టబోతున్నాడని పేర్కొన్నారు.

ప్రతిపక్ష నాయకులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతూ నమ్మిన ప్రజలను మోసం చేస్తున్నారని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. కడియం, దానం నాగేందర్‌లను నమ్మి ప్రజలు గెలిపిస్తే సిగ్గులేకుండా ఆ పార్టీ రాజీనామా చేయకుండానే అధికార పార్టీలోకి చేరారని మండిపడ్డారు. దమ్ముంటే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి తేల్చుకోవాలన్నారు. బీజేపీలో 8మంది ఎమ్మెల్యేలున్నారని, వారంతా తెలంగాణ ప్రజల హక్కుల కోసం కొట్లాడుతారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లెక్క నమ్మిన ప్రజలను మోసం చేయరని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒక్కటేనని, రెండు వేర్వేరు కాదన్న విషయం ప్రజలు గమనించాల న్నారు. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో కి వస్తున్నారని రేవంత్‌రెడ్డి అంటున్నాడని గుర్తుచేశారు. కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా పబ్బం గడుపుతోందని విమర్శించారు. తెలంగాణ సాధనలో సుష్మాస్వరాజ్, ఎల్‌కే అద్వానీ ఆధ్వర్యంలో బీజేపీ ఉద్యమించిన విషయం, జేఏసీతో కలిసి పనిచేసిన విషయం ఉద్యోగులు, మేధావులు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించే బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కిషన్ రెడ్డి కోరారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 12 సీట్లు బీజేపీ గెలవబోతోందని, అదే స్ఫూర్తితో ఎమ్మెల్సీని గెలిపించి విద్యావంతులు తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పట్టభద్రుల ఎన్నికల ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు జనార్ధన్‌రెడ్డి, రామచందర్‌రావు, ఎంపీ అభ్యర్థులు అరూరి రమేశ్, అజ్మీరా సీతారాంనాయక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ఘూర్తినేని ధర్మారావు, వివిధ జిల్లాల అధ్యక్షులు, ఎమ్మెల్యేగా పోటీచేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

నేను ప్రశ్నించే గొంతుకను..

- మేధావులనే శాసనమండలికి పంపాలి..
- బీజేపీ నన్ను రాజకీయంగా హత్య చేస్తే.. కేసీఆర్ ఆదరించారు..
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు కావడంలేదు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే పోటీ
- పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి



మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న ఏనుగుల రాకేష్‌రెడ్డి

వడ్డెపల్లి, మే 18: ప్రజా, ఉద్యోగ, నిరుద్యోగుల సమస్యలపై నిత్యం పోరాడి ప్రశ్నించే గొంతుకను అవుతానని వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి స్పష్టం చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో ఆయన మాట్లాడారు. మేధావులు, విద్యావంతులు తనను ఆశీర్వదించి శాసనమండలికి పంపించాలని కోరారు. మోసగాళ్లు, బ్రోకర్లకు అవకాశం ఇస్తే గోసపడక తప్పదన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీ తనను రాజకీయంగా హత్య చేసి నడిబజారులో పడేస్తే కేసీఆర్ చేరదీసి గుండెల్లో పెట్టుకున్నారని రాకేష్‌రెడ్డి ఆవేదనతో చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు కావడం లేదని ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆరోపించారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే వచ్చే వేతనంతో పేద పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తానని రాకేష్‌రెడ్డి తెలిపారు. మెగా డీఎస్సీ జాబ్ క్యాలెండర్ ఏర్పాటుతో పాటు ఉద్యోగుల పీఆర్సీ సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నిస్తానని పేర్కొన్నారు. వరంగల్‌లో వరదలొస్తే వందలాది మందికి ఆహార ప్యాకెట్లు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేశానని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో రెడ్‌జోన్‌లలో తిరిగి ప్రజలకు భరోసా కల్పించడంతో పాటు వారికి అవసరమైన నిత్యావసర సరుకులను అందజేసినట్లు తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 34 శాసనసభ నియోజకవర్గాల్లో 32మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఉన్నారని, కేవలం బీఆర్ఎస్‌కు చెందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డిలు మాత్రమే ప్రాతినిథ్యం వహిస్తున్నారని రాకేష్‌రెడ్డి చెప్పారు. బలమైన ప్రతిపక్షం బలమైన నాయకుడిని మండలికి పంపిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. జీవో నంబర్ 46 రద్దు చేస్తామని చెప్పినా.. అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత రేవంత్‌రెడ్డి ఐదు నెలలు గడిచినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదని విమర్శించారు. తాను ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత జీవో నంబర్ 46 రద్దు కోసం ప్రజలతో కలిసి పోరాడు తానని చెప్పారు. తనను ఆదరించి, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రాకేష్‌రెడ్డి కోరారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు బీఆర్ లెనిన్, గాడిపెల్లి మధు, మస్కపురి సుధాకర్‌తో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుకనై పోరాడుతా..

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి
- మడికొండలో ఎన్నికల సన్నాహక సమావేశం



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

మడికొండ, మే 18: తనను ఆశీర్వదించి మండలికి పంపిస్తే ప్రజా గొంతుకనై సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తానని వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి అన్నారు. మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో శనివారం మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య అధ్యక్షన జరిగిన ఎమ్మెల్సీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశంలో రాకేశ్‌రెడ్డి మాట్లాడారు. పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవాలని, వరంగల్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని విదేశాల్లో ఉన్నతమైన ఉద్యోగం వదిలి వరంగల్‌కు వచ్చానన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ కాంగ్రెస్ పార్టీ చెప్పిన మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు వారికి పట్టం కట్టారన్నారు. జాబ్ క్యాలెండర్ హామీ మీద ఇప్పటివరకు ఒక్క ప్రకటన లేదని, నాలుడు వేల నిరుద్యోగుల భృతి మీద చర్చ లేదన్నారు. మెగా డీఎస్సీ మీద ఒక్క మాటలేదని, అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీని గెలిపిస్తే ప్రజాపక్షమై, ప్రజా గళమై, ప్రజాగొంతుకై మండలిలో పోరాడే వ్యక్తిని పంపినట్లవుతుందని తెలిపారు. విద్యావంతులు, నిరుద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పట్ల తనకు సంపూర్ణమైన అవగాహన ఉందని, వారి సమస్యల పై పోరాటం సాగించి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. తన మాయ మాటలతో, ప్రతీ రోజూ పార్టీలు మారుతూ, బెదిరిస్తూ బ్రోకరిజం చేసే తీన్మార్ మల్లన్నకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. నీతి, నిజాయితీతో పేదలకు సేవ చేయాలని వచ్చిన రాకేశ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి చట్ట సభకు పంపాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, సుధీర్‌కుమార్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, పట్టభద్రులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల నిధుల దుర్వినియోగం

- కొందరు అధికారుల నిర్వాకం
- ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు
- విచారణకు కలెక్టర్‌కు సీఈవో ఆదేశం

హనుమకొండ, మే 18 (ఆంధ్రజ్యోతి): ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కొందరు అధికారులు నిధులు వినియోగంలో చేతివాటం ప్రదర్శించినట్టు తెలుస్తోంది. సుమారు రూ.80లక్షల నుంచి రూ.90లక్షల మేరకు దుర్వినియోగానికి పాల్పడినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధ్యతాయుతమైన పౌరుడి పేరుతో ఒక అజ్ఞాత వ్యక్తి ఈ విషయమైన ఇటీవల రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో)వికాస్‌రాజ్‌కు ఫిర్యాదు చేశాడు. సీఈవో ఈ విషయమై విచారణ జరపాల్సిందిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కోరారు. వివరాల్లోకి వెళితే..

కిందటేడు నవంబరులో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన నిధులను ప్రభుత్వం అన్ని జిల్లా కలెక్టరేట్లకు అందుబాటులో ఉంచింది. ఇదే అవకాశంగా తీసుకొని కొందరు అధికారులు నిధుల వినియోగంలో చేతివాటం ప్రదర్శించినట్టు ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశాడు. హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో కీలక హోదాలో ఉన్న ఒక అధికారి, ఒక డిప్యూటీ తహసీల్దార్ దొంగ బిల్లులు పెట్టి సుమారు రూ.80 నుంచి రూ.90లక్షల వరకు దుర్వినియోగం చేశారని, కలెక్టర్‌ను తప్పుదోవపట్టించారని అందులో పేర్కొన్నాడు. మరో డిప్యూటీ తహసీల్దార్ పరకాల నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి పెద్దఎత్తున నిధులను దుర్వినయోగానికి పాల్పడ్డాడని, ఇట్లా అడ్డంగా సంపాదించిన నిధులతో ఇటీవలే విలాసవంతమైన కియా కార్‌ను కొనుగోలు చేశాడని, అంతే కాకుండా లోక్‌సభ ఎన్నికల్లో కూడా నిధుల దుర్వినియోగానికి ఎత్తుగడ వేశాడని తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల ముందు నాటికి హనుమకొండ కలెక్టర్‌లో పని చేసిన పూర్వ ఆర్డీవోకు అత్యంత సన్నిహితులైన మరో ఇద్దరు డిప్యూటీ తహసీల్దార్లు కూడా తప్పుడు బిల్లులు సమర్పించి పెద్ద మొత్తంలో నిధులు స్వాహా చేశారని కూడా ఆరోపించారు. ఈ నలుగురు ఉద్యోగులు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ నాయకులకు పూర్తిగా సహాయ, సహకారాలు అందించి తద్వారా పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించారని కూడా ఆ ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఆయన కోరారు. తన దగ్గర పూర్తి వివరాలు ఉన్నాయని తెలిపారు. ఈ ఫిర్యాదుపై సీఈవో వికాస్‌రాజ్ సానుకూలంగా స్పందించారు. దీనిపై విచారణ జరపాల్సిందిగా కోరుతూ హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను ఆదేశించారు. కలెక్టర్ దీనిపై అంతర్గతంగా విచారణ జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఈ విషయమై కలెక్టర్‌ను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా ఫిర్యాదు అందగానే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.



ర్యాంకులు సాధించిన ఎస్సార్ విద్యార్థులు

ఎప్‌సెట్ ఫలితాల్లో ఎస్సార్ ప్రభంజనం

వరంగల్ ఎడ్యుకేషన్, మే 18: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎప్‌సెట్ ఫలితాల్లో ఎస్సార్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఎస్సార్ విద్యా సంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి అన్నారు. ఎంపీసీ విభాగంలో కొంతం మణితేజ రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు సాధించగా దొంతుల మనీష్ 24, టి. తేజస్వీ 161, ముంకాల గణేష్ 199, కె. శ్రీరామ్‌రెడ్డి 291, చల్ల హర్షిత 334, ఆర్. దీపాన్షరెడ్డి 412, కె.వర్షిణి 494, ఎస్.రాహుల్ 546, జి.రాజీవ్ 552, అబుతల్హా 554 ర్యాంకు సాధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను వినూత్నమైన పద్ధతుల్లో బోధించడం వల్లనే నిరంతరం ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని వరదారెడ్డి అన్నారు. 50 యేళ్లుగా పటిష్టమైన ప్రణాళికతో హైస్కూల్, జూనియర్ కళాశాలలు, ఎప్‌సెట్, ఐఐటీ, నీట్‌లలో బోధన చేస్తున్నామన్నారు. విద్యార్థుల పట్టుదల, అధ్యాపకుల కృషి, తల్లిదండ్రుల సహకారంతో ఎస్సార్ విద్యార్థులు ఎప్పటికప్పుడు ఫలితాల్లో ప్రత్యేక స్థానాన్ని నెలకొల్పుతున్నారన్నారు. డైరెక్టర్లు సంతోష్ రెడ్డి, మధుకర్‌రెడ్డితో కలిసి విద్యార్థులను అభినందించారు.

శివాని విద్యార్థుల విజయదుందుభి



ర్యాంకులు సాధించిన శివాని విద్యార్థులు



వరంగల్ ఎడ్యుకేషన్, మే 18: ఎప్‌సెట్ ఫలితాల్లో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయదుందుభి మోగించినట్లు కళాశాల కరస్పాండెంట్ టి.స్వామి తెలిపారు. శనివారం ప్రకటించిన ఫలితాల్లో శివాని కళాశాల విద్యార్థులు చరిత్ర తిరగరాస్తూ మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. గుర్రం వర్షిత 3854 ర్యాంకు, చీమకుర్తి సాధ్విక 4036, వోడపెల్లి అస్విత 5731, కుసుమ శ్రీజ 6316, దాసరి స్వేత 8917, తిప్పారపు గణేష్ 9080, అరికిల్ల నిస్సి 9732, రాయబోయిన తిరుపతి 9813, వడ్డె రిషితప్రియ 10668 ర్యాంకు సాధించారన్నారు. వీరితో పాటు పలువురు విద్యార్థులు సైతం ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కరస్పాండెంట్ టి.స్వామి పేర్కొన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్స్ జి.సురేందర్‌రెడ్డి, వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టి.రాజు, ఎన్.రమేశ్, ఏ.మురళీధర్, వి.సురేశ్, ఎస్.సంతోష్‌రెడ్డి అభినందించారు.

ఎంసెట్‌లో షైన్ విజయకేతనం



ర్యాంకులు సాధించిన షైన్ విద్యార్థులు

వరంగల్ ఎడ్యుకేషన్, మే 18: ఎంసెట్ - 2024 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 466, 1370 ర్యాంకు సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు సాధించినట్లు షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. మెడికల్ కేటగిరిలో టి.హేమప్రియ 466, ఎండి.సోహెల్ 732, ఆర్.వైష్ణవి 7645, ఆర్.ధనస్మిత 8525 సాధించగా, ఇంజనీరింగ్ కేటగిరిలో వి.సరయురెడ్డి 1370 ర్యాంకు, సిమి రిజ 1385 ర్యాంకు, బి.రుణ్ 3154, సిహెచ్. చరణ్‌తేజ 6371, పి.జయంత్ 9103 ర్యాంకు సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు మెడికల్ కేటగిరిలో 22 మంది విద్యార్థులు 15వేల లోపు మార్కులు, ఇంజనీరింగ్ కేటగిరిలో 36 మంది 15వేలలోపు మార్కులు సాధించారని ఆయన తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ, మోటివేషన్‌తో మాములు విద్యార్థులను కూడా తీర్చదిద్దుతామన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు పి.రాజేంద్రకుమార్, మూగుల రమ, మూగుల రమేశ్, మారబోయిన రాజుగౌడ్, కొత్తకొండ శ్రీనివాస్‌గౌడ్, ప్రవళిక, అధ్యాపక బృందం అభినందించింది.

భద్రకాళి దేవికి వసంతోత్సవం



వరంగల్ కల్చరల్, మే 18: నగరంలోని భద్రకాళి దేవస్థానంలో శనివారం (తొమ్మిదో రోజు) భద్రకాళి అమ్మవారికి వసంతోత్సవం పూజలు కన్నుల పండువగా జరిగాయి. ప్రధానార్చకులు భద్రకాళి శేషు వసంతోత్సవం పూజలు నిర్వహించారు. తెలంగాణ, వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ సంఘం ఉభయ దాతలుగా వ్యవహరించారు. రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో కుల పెద్దలు పట్టువస్త్రాలు సమర్పించారు. సాయంత్రం సర్వభూపాల వాహనంపై ఉత్సవమూర్తి ఊరేగారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నకిరేకంటి మోహన్‌గౌడ్, చింత రమేష్‌గౌడ్, దూలం రాజేందర్‌గౌడ్, పరమేశ్వర్‌గౌడ్, రాజుగౌడ్, రజినీకాంత్ గౌడ్, బీమగాని సౌజన్య పాల్గొన్నారు.



TEACHERS WANTED
★ A well reputed school in Hanamkonda wanted Principal, Vice-Principal & all faculty Pre-primary, Primary High School apply by mobile or mail detail (CV) within 15 days. vasu2103@gmail.com. Cell : 6300522259
AJW-177847

కావలెను
★ సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపర్స్, రిసెప్షనిస్టులు & కంప్యూటర్ ఆపరేటర్స్ వెంటనే కావలెను. వయసు : 20 నుండి 45 (స్త్రీ/పు) సం.ప్ర.॥ 8985313364, 9966552993
AJW-5889

కావలెను
★ హోటల్ థౌసండ్ పిల్లర్స్ బాలసముద్రం రోడ్డు, హన్మకొండలో పని చేయుటకు అనుభవం కలిగిన స్టీవార్డ్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కిచన్ క్లీనింగ్ (KST) కావలెను. బయోడేటతో సంప్రదించగలరు. సెల్ : 9182056622/33
AJW-27555

WANTED TEACHERS
★ Physical Science, Maths, Biology, Primary Eng & EVS, PET, Bus Drivers / Cleaners, Sweepers and Hostel Wardens. Cont : Saketha High School. Cell : 9246417889, 7207211007
AJW-159779

WANTED
★ వార్డ్ బాయ్స్ & ఆయాలు కావలెను. హన్మకొండ కిషన్‌పుర, నయీంనగర్ హాస్పిటల్స్‌లో పని చేయుటకు సంప్రదించండి : 8 గంటల డ్యూటీ. సెల్ : 7702686277, 9346988559
AJW-7098

WANTED TEACHERS
★ Wanted Teacher to Teach 7th to 10th Bilogy & English. From 1st to 6th All subjects. English Fluency is must. Ratnam High school, Rangashaipet, Warangal. Ph : 9441412898
AJW-166097

WANTED
★ హవిలా అసోసియేట్ నందు పనిచేయుటకు ఫిమేల్ టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. సంప్ర॥ REC దగ్గర, NIT కాలేజీ ప్రక్కన, హనుమకొండ. సెల్ : 7981081861
AJW VINO

WANTED
★ హవిలా అసోసియేట్ నందు పనిచేయుటకు ఫిమేల్ టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. సంప్ర॥ REC దగ్గర, NIT కాలేజీ ప్రక్కన, హనుమకొండ. సెల్ : 7981081861
AJW VINO

WANTED
★ తొర్రూరు, తిరుమలగిరి, దంతాలపల్లి పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ 8 గం॥లు, జీతం : 11,000/-, రూము సౌకర్యం కలదు. సంప్ర॥ 9848095111, 9949633143
AJW-VINO

WANTED
★ హన్మకొండ చౌరస్తా విజయటాకీస్ (పాతది) ఎదురుగా గల రాజీవ్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల యందు పనిచేయుటకు 10th, Inter, Degree (Pass or Fail) అయిన అర్హత ఆసక్తి కలిగిన యువతులు కావలెను. సంప్ర॥ 9949158015, 9391142376
AJW-VINO

WANTED TEACHERS
★ Higher Classes Physical Science (Full time), 1st to 7th Classes. English. Sujatha Vidyanikethan high School, Hasanparthy. Contact : 9866574875
AJW-159780

WANTED
★ ప్రముఖ బుక్ పబ్లికేషన్స్‌లో పని చేయుటకు లేడీ టీచర్ డ్రైవర్స్ (3) కావలెను. డిగ్రీ, ప్రి-ప్రైమరీ / ప్రైమరీ బోధన అనుభవం. ఇంగ్లీష్ ఇష్టం ఉండాలి. కమ్యూనికేషన్ స్కిల్స్. వరంగల్. సం॥ప్ర॥7382733795
AJW-14238

WANTED
★ HNK శ్రీదేవి హాస్పిటల్‌లో పనిచేయుటకు లేడీ ఫార్మాసిస్ట్, లేడీ కంప్యూటర్ ఆపరేటర్, OT బాయ్స్, ANM/GNM సిస్టర్స్ కావలెను. సంప్ర॥ శ్రీదేవి హాస్పిటల్, M.S. రెడ్డి కాంప్లెక్స్ వెనుక, కాకాజీకాలనీ, హన్మకొండ. సెల్ : 8985985588
AJW-3880

WANTED TEACHERS
★ Wanted Teachers all Subjects to Teach Pre-Primary, Primary Classes & P.E.T. Any Degree with English Medium Background of School Education and Trained Teachers 12 Months Salary. Cont : AVR Royal OAKS SCHOOL, Mogilicherla, Warangal. Cell : 9493562928
AJW-186036

LAND FOR SALE
★ హన్మకొండ అదాలత్ సెంటర్‌కు 10 కి.మీ.లు GHMC పరిధిలో గల అమ్మవారిపేట గ్రామంలో 44 గుంటల భూమి అమ్మబడును. Clear Title, తెలంగాణ పాస్‌బుక్ రైతుబంధు గలదు. సంప్ర॥ 9848279266
AJW-159694

ప్లాట్లు అమ్మబడును / కొనబడును
★ ఉమ్మడి వరంగల్‌లో KUDA Plots, వ్యవసాయ భూములు, కమర్షియల్ బిల్డ్స్, ఇళ్లు కొనాలన్న, అమ్మాలన్న TR రియల్ ఎస్టేట్ Property Show కి రండి. Here 100% కియర్. సంప్ర॥ సిరి - 9666864866
AJW-7097

HOUSE FOR SALE
★ నక్కలగుట్ట, Housing Board Colony HNK నందు మంచి లొకేషన్‌లో 2 BHK ఇల్లు అమ్మకానికి కలదు. Rate Negotiable. Cont : 7013066695
AJW-186037

PLOT FOR SALE
★ HNK SR College, Battupally, KZP-WGL Bye pass Road లో 36x50 or 72x50 Size లో 200 or 400 Sq. Yards LRS కలిగిన Registred Plot for Sale. Cont : 7702571880
AJW-186035

PLOTS FOR SALE
★ GWMC & KUDA అప్రూవ్డ్ లేఅవుట్ చింతగట్టు హన్మకొండలో అన్ని అభివృద్ధి పనులతో అమ్మబడును. కేవలం 15,000/-లకు గజం మాత్రమే. సంప్ర॥ 9849992488
AJW-5875

FARM PLOTS FOR SALE
★ ORR కి 400 మీటర్ల దూరంలో కాజీపేట దగ్గరలో 6 పండ్ల మొక్కలతో ప్లాట్లు కలవు. గజం కేవలం రూ॥ 7500/- మాత్రమే. పూర్తి వివరాలకు : 9553182182, 9502530830
AJW-188049

FLATS FOR SALE
★ హన్మకొండ గోపాల్‌పూర్‌లోని అరుణోదయ కాలని రోడ్ నెం.3లో సిద్ధార్థ విజయలక్ష్మి రెసిడెన్సీలో 1st Floorలో 2BHK Flat No.103 మరియు 4th Floorలో 2BHK Flat No.403 Deluxe flats అమ్మబడును. Cont : 9502265167, 9059127752
AJW-188044

PLOT FOR SALE
★ HNK యాదవనగర్ పెట్రోల్ పంప్ దగ్గర, రెడ్డిపురం రోడ్ విజయలక్ష్మి కాలని, రోడ్ నెం.2లో 266 Sq yards East facing ప్లాట్ అమ్మబడును. Ready to Construction. Cont : 9849077814
AJW-188046

ప్లాటు అమ్మబడును
★ వడ్డెపల్లి ఫిల్టర్‌బెడ్ సర్వీస్ రోడ్ నుండి రైల్వే గేట్ దాటిన తర్వాత సర్వీస్ రోడ్ అనుకొని కుడివైపున 30 ఫీట్ల రోడ్డు కలదు. తూర్పు ఫేస్ గల ప్లాట్ 200 గజాలు, (LRS కట్టిన ప్లాటు). సంప్ర॥ 9849824814
AJW-14235

PLOTS FOR SALE
★ హసన్‌పర్తి to జయగిరికి వెళ్లే దారిలో 1 కి.మీ. దూరంలో రోడ్డుకు ఆనుకొని KUDA లే అవుట్ వెంచర్లో అతి తక్కువ ధరకే ప్లాట్లు అమ్మబడును. సంప్ర॥ 9281131001
AJW-3878

PLOTS FOR SALE
★ KUDA Layout Plots for Sale & Independent Houses for Sale. Near Gorrekunta, Potharajpally, Warangal. Contact : Srikanth : 7013397258, 8328168015
AJW-188099

PLOTS FOR SALE
★ KUDA Layout Plots for Sale & Independent Houses for Sale. Near KITS College, Erragattu Gutta, Ambala Road. Contact : Srikanth : 7013397258, 8328168015
AJW-188100

ఇల్లు అమ్మబడును
★ తొర్రూరు పట్టణంలో మెయిన్ రోడ్‌కు 108 చ॥గ॥లలో 3 అంతస్తుల ఇల్లు అమ్మబడును. సం.ప్ర.॥ 9949575150
AJW-186201

HOUSE FOR SALE
★ హన్మకొండ చౌరస్తాకు 1 KM దూరంలో రెడ్డి కాలనీలో 255 చ॥గ॥ల స్థలంలో రెండు వైపులా రోడ్ కలిగిన G+1 2100 Sft తో 3BHK & పూజగది కలిగిన నూతన బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ 7396946530
AJW-188090

3+2 స్కీం కలదు

TUITIONS
★ Tuitions for Inter, B.Tech and Diploma regular/Backlog Students. Home tution also Available. 100% Pass Assistant Course. Kaleshwari Institute of Maths & Science. M.G. Road, Wgl. Ph : 9032857572, 8186050481
AJW-188094

JOB OPPORTUNITY
★ Jobs Male/Female, Age 18 to 37 Yrs. Salary 15,000/- (Food & Accommodation) Office UICT, Hanamkonda. Cont : 9966343485
AJW-5881

FREE COMPUTER COACHING
★ PGDCA, DTP, TALLY, PHYTON, UICT COMPUTER EDUCATION, Kishanpura & Mulugu Road, HNK. Cont : 9966343485
AJW-5880

లాస్ట్ ఛాన్స్ అక్టోబర్ పరీక్షల్లో
★ ఓపెన్ 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, పీజీ, 100%పాస్ గ్యారంటీతో పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి. ఫైన్‌తో లాస్ట్ డేట్ 20/5/2024. ఫోన్: 8019383310
AJH-002326

LEASE / RENT
★ జులైవాడలో 1st Floor 2400 Sft. (5 Rooms + 3 Halls) కిరాయికి ఇవ్వబడును. Suitable for Offices, Hostels, etc., Cont : 9959726765
AJW-188039

LEASE / RENT
★ HNK ప్రశాంత్‌నగర్ Near బాంబార్ 100 ఫీట్ల రోడ్ దగ్గర 40 ఫీట్ల రోడ్డుకు ఆనుకొని ఉన్న కమర్షియల్ బిల్డింగ్ గ్రౌండ్‌ఫ్లోర్ Size (35x48) 1700 sft గలదు. బ్యాంక్స్, ఆఫీసెస్, హాస్పిటల్స్, కిరాయికి ఇవ్వబడును. Cont : 7680022949
AJW-188048

LAND FOR LEASE
★ మడికొండ నుండి ఎల్కుర్తికి BT Road కు నేషనల్ హైవేకు దగ్గర ఉన్న 1.05 ఎకరాల ఓపెన్ ల్యాండ్ కాంపౌండ్ వాల్, 1 రూము ఉన్న ల్యాండ్ స్టాక్ యార్డ్స్, గోదాములకు, సర్వీస్ సెంటర్స్‌కు లీజుకు ఇవ్వబడును. సంప్ర॥ 7093873666
AJW-188043

COMMERCIAL SPACE FOR RENT
★ 2250 Sft Fully Furnished Office space for rent, 2nd Floor, 20 Rs/Sft NGOs Colony Main Road, Near Sumangali Function Hall. Contact : + 91-9849155229/9502299500
AJW-721

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

శ్రీకృష్ణ ఆయుర్వేదిక్
★ శ్రీకృష్ణ ఆయుర్వేదిక్ క్లినిక్ & మెడికల్ స్టోర్స్ నందు అన్ని జబ్బులకు ట్రీట్‌మెంట్ ఇవ్వబడును. కన్సల్టేషన్ సమయం : ప్రతి రోజు సా॥ 5 గం॥ల నుండి 8:30 గం॥ల వరకు & ప్రతి ఆదివారం ఉ॥ 10 గం॥ల నుండి 8.30 గం॥ల వరకు. సంప్ర॥ 8106820311, 9676729606
AJW-188065

ఆత్మీయ రిహాబ్ సెంటర్
★ ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం, క్యాన్సర్ పేషెంట్స్ కొరకు అవసరమగు 24 గంటల సేవలు అందించబడును.. సంప్ర : 6381476205, 9440325526
AJM-11661

CHANGE OF NAME
★ I, KRUPA SRAVANTHI NAMA (Old Name) H.No.16-12-22/1, Labour Colony, Warangal, T.S. have changed my name from KRUPA SRAVANTHI NAMA to SRAVANTHI BHOPALLI (New Name), W/o. MADHUKAR RAO BHOPALLI in all my Records
AJW-188098

CHANGE OF NAME
★ I, NIRANJAN MUSKE (Old Name) H.No. 2-11-514/16, Gopalpur, Hanumakonda, T.S. have changed my name from NIRANJAN MUSKE to NIRANJAN MUSHKE (New Name), S/o. RAJAIAH MUSHKE in all my Records
AJW-188098

CHANGE OF NAME
★ I, PADMA BOJJAM (Old Name) H.No. 1-9-1138/A, Sahakar Nagar, Hanumakonda, T.S. have changed my name from PADMA BOJJAM to PADMA TOODI (New Name), W/o. DHEERAJ KUMAR REDDY in all my Records
AJW-188098

LOST DOCUMENT
★ P.Srinath Reddy have Lost a Registration Document No.4994/97 Flat No. 215, Sai Durga Gardens, Nacharam On 16-04-2024 while travelling in a bus from Chowrastha. Hanamkonda. if anybody found it please contact : 9849238007
AJM-11662

భద్రకాళి వాటర్ ప్రూఫింగ్
★ వర్షాకాలంలో స్లాబ్, సైడ్ గోడ, వాటర్ ట్యాంక్, బాత్రూమ్, ఓపెన్ టెర్రస్, బాల్కానీ, బిల్డింగ్ లీకేజ్ సమస్యలను కెమికల్స్ ద్వారా టెక్నికల్ వర్కర్స్‌తో 100% గ్యారంటీతో అరికట్టబడును. ఫోన్ : 7989775119
AJH-002328

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013, 8978510273
వరంగల్ 9985406150, 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

● జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్

మహబూబాబాద్ రూరల్, మే 18 : పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. మానుకోట జిల్లా కోర్టులో శనివారం పర్యావరణ పరిక్షించాలంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మనిషి సామాజిక బాధ్యతగా చెట్లను నాటి, వాటిని సంరక్షించినప్పుడే పర్యావరణాన్ని కాపాడినవారమవుతామని చెప్పారు. నాటిన మొక్కలు పెరిగి వృక్షాలుగా మారినప్పుడు వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని సకాలంలో వర్షాలు కురిస్తాయన్నారు. దీంతో పంటలు బాగాపండి కరువు దరిచేరదని చెప్పారు. ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నీడ కోసం అందరూ మొక్కలు నాటాలని కోర్టు ఆవరణలో ఉన్న ఓ వృక్షానికి ప్లకార్డును అమర్చారు. సీనియర్ సివిల్ జడ్జి సురేష్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి తిరుపతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటస్వామి, జీపీ కొంపెల్లి వెంకటయ్య, ఏజీపీ బోనగిరి ఆనంద్‌గుప్తా, నాగేశ్వర్‌రావు, యాదగిరి, పరికిపండ్ల అశోక్ పాల్గొన్నారు.

'తెలంగాణ త్యాగధనులు, ద్రోహులకు మధ్య జరుగుతున్న పోటీ'

మహబూబాబాద్ టౌన్, మే 18 : ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ త్యాగధనులకు, తెలంగాణ ద్రోహులకు మధ్య జరుగుతున్న పోటీ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్‌లో నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ సన్నాహక సమావేశాన్ని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఆశయానికి, ఆహంకారానికి మధ్య, నిజానికి, అబద్ధానికి మధ్య జరుగుతున్న ఎమ్మెల్సీ పోటీల్లో ఆశయాన్ని, నిజాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఆషామాషీవి కావని, మేథావులు, విద్యావంతులు ఓటువేసేవని, వారు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చి నాడు సమైక్యవాదుల గుండెల్లో రైళ్ల పరుగెత్తించిన మానుకోట పట్టభద్రులు మళ్లీ బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నపై 56 కేసులు ఉన్నట్లు స్వయాన ఆయనే అఫిడవిట్‌లో పేర్కొన్నారని, మోసగాళ్లను శాసనమండలికి పంపిద్దామా.. లేదా సమాజ సేవ కోసం ఆమెరికాలో ఉన్నత ఉద్యోగాన్ని వదిలి వచ్చి ప్రజాసేవ చేస్తున్న రాకేష్‌రెడ్డిని పంపించాలా మేధావులు ఒక్కసారి ఆలోచించాలన్నారు. ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని గెలిపించి శాసనమండలికి పంపిస్తే పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై గొంతెత్తుతారని చెప్పారు.

అబద్ధాల కాంగ్రెస్‌ను ఓడించండి
ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కానీ హామీలతో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ పాలనలో అనేక సంక్షేమ పథకాల అమలుతో పాటు ఉద్యోగ, ఉపాధి కల్పన జరిగిందన్నారు. 11 వేల మంది కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదని చెప్పారు. హైదరాబాద్‌లో ఐటీ రంగంలో 3 లక్షల నుంచి 9 లక్షల ఉద్యోగ కల్పనకు కృషి చేసింది మాజీ సీఎం కేసీఆర్ అని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ.. తనను ఆశీర్వదించి శాసనమండలికి పంపిస్తే ప్రజా గొంతుకగా నిలుస్తానని చెప్పారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పెద్దల సభకు మేథావులను పంపాలే తప్ప మోసగాళ్లను పంపవద్దని, పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికే రాజకీయాల్లోకి వచ్చానని, తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తే వారికి నియామక పత్రాలు ఇచ్చి తామే ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, నాయకులు, ప్రజాప్రతినిధులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి,యాకూబ్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, ఎండీ.ఫరీద్, ఎల్ది మల్లయ్య, మాధవి, వెంకట్‌రెడ్డి, దుర్గేష్, రవీందర్, రామకృష్ణ, నవీన్‌రెడ్డి, రామన్ననాయక్, లక్ష్మణ్, అశోక్ నాయక్, రమేష్, వీరస్వామి పాల్గొన్నారు.

జూన్10 నాటికి యూనిఫాంలు స్కూళ్లకు చేరాలి

● జిల్లా విద్యాశాఖాధికారి రామారావు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మే 18 : జిల్లాలోని అన్ని పాఠశాలలకు జూన్ 10 నాటికి విద్యార్థులకు అందించే ఉచిత యూనిఫాంలు స్కూళ్లకు చేర్చాలని డీఈవో రామారావు అన్నారు. మానుకోటలోని మోడల్‌స్కూల్‌లో ఉన్న యూనిఫాం స్టోరేజ్‌ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వచ్చిన యూనిఫాం క్లాత్‌ను మండల విద్యార్థుల సంఖ్యకు సరిపడా కొలతల ప్రకారం మహబూబాబాద్, బయ్యారం, గార్ల, డోర్నకల్, కురవి మండలాలకు చేర్చడం జరిగిందన్నారు. చేరిన క్లాత్‌ను స్కూళ్ల వారీగా అందించాలన్నారు. వచ్చిన యూనిఫాం కుట్టించి ప్రతీ విద్యార్థికి ఒకజత యూనిఫాం అందించేలా ఎంఈవో, ఎంఎస్‌వోలు, ఎంఐఎస్‌లు, సీవోలు, సీర్పీలు చర్యలు చేపట్టాలన్నారు. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ హ్యాండ్లూమ్, సీఎంవో చంద్రశేఖర్ ఆజాద్, డీఎస్వో అప్పారావు ఉన్నారు.

నేడు మానుకోటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మహబూబాబాద్ రూరల్, మే 18 : జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు టౌన్ ఏఈ సంగీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మానుకోట పట్టణంలోని పాత బజారులో మునిసిపాలిటీ ఏరియా, మార్కెట్‌రోడ్, హౌసింగ్‌బోడ్, అయ్యప్ప టెంపుల్ రోడ్డు, రైల్వే స్టేషన్‌రోడ్డు, హస్తినాపురం, గోపాలపురం, బస్టాండ్ ఏరియా, రాంచంద్రాపురం కాలనీ, ఎన్టీఆర్ నగర్, ఆర్టీసీ బస్టాండ్ రోడ్, గాయత్రిగుట్టతో పాటు పలు కాలనీల్లో చెట్లకొమ్మల తొలగింపు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

22న కురవి ఏకలవ్య మోడల్ పాఠశాలలో ప్రవేశాలకు ఎంపిక

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మే 18 : జిల్లాలోని ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఈనెల 22న కురవి ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఎంపికలు ఉంటాయని సీరోలు ప్రిన్సిపాల్ ఎస్.చైతన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యాసం వత్సరంలో జిల్లాలోని కురవి, సీరోలు, బయ్యారం, కొత్తగూడ, గూడూరు ఏకలవ్య గురుకుల పాఠశాలల్లో ఇంటర్మీయట్ ప్రథమ సంవత్సరం ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పాఠశాలల్లో సీబీఎస్ ఈ సెల బస్‌తో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులలో ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులు ఉదయం 10 గంటలకు ఎస్సెస్సీ మెమో, టీసీ, స్టడీ సర్టిఫికెట్స్ కులం, ఆదాయం, నివాసం అన్ని ఒరిజినల్, నాలుగు పాస్ ఫొటోలు, ఆధార్ కార్డుతో పాటు రెండుసెట్ల జిరాక్స్ కాపీలను తీసుకొని హాజరు కావాలన్నారు. దరఖాస్తు చేసుకొని విద్యార్థులు కూడా కౌన్సిలింగ్‌కు హాజరు కావచ్చన్నారు. ఈ ప్రవేశాలకు గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. సీబీఎస్‌ఈ/స్టేట్ జీపీఏ ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీకి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

● టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి



వీసీలో పాల్గొన్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్

మహబూబాబాద్, మే 18 (ఆంధ్రజ్యోతి) : వచ్చేనెల 9వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ నుంచి గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్ ఏర్పాట్లపై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, డీసీపీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్ష ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నివసతులు కల్పించాలని చెప్పారు. తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకో వాలన్నారు. సెల్‌ఫోన్‌లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిం చవద్దని ఆదేశించారు. కలెక్టర్లు పోలీస్‌శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓఎంఆర్ షీట్‌లు, ప్రశ్నాపత్రాలను పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో బందోబస్తు నడుమ ఉంచాలని పేర్కొన్నారు. వాటిని పరీక్ష కేంద్రాలకు జాగ్రత్తగా తీసుకువెళ్లాలని తెలిపారు. జూన్ 9న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుం దని, గంటన్నర కంటే ముందు అంటే ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమ తించాలన్నారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. ప్రహరీ చుట్టు తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజీ జరుగకుండా పకడ్బందీగా వ్యవహరించాలన్నారు.

ఈనెల 22వ తేదీన హైదరాబాద్‌లో బయోమెట్రిక్, పోలీస్ ఆఫీసర్లు, పోలీస్ నోడల్ ఆఫీసర్లకు శిక్షణ ఉంటుందన్నారు. రీజినల్ కోఆర్డినేటర్లు, చీఫ్ సూపరిండెంట్‌లు పరీక్ష ముగిసే సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకో వాలని, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ జిల్లాలోని 12 కేంద్రాల్లో 4,412 మంది అభ్యర్థులు పరీక్ష రాయనుండగా వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. పరీక్ష ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా దృష్టి సారించామన్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్, ఆర్డీవోలు ఎల్.అలివేలు, నర్సింహారావు, అధికారులు శ్రీనివాసరావు, సత్యనారాయణ, కళావతిబాయి, నరేష్, శివప్రసాద్, వినోద్, భద్రకాళి, అనురాధ, భరత్ పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు పోటీలు

● మానుకోట క్రికెట్ అసోసియేషన్ ఇన్‌చార్జ్ అజయ్‌సారథిరెడ్డి



క్రికెట్ శిక్షణ శిబిరంలో క్రీడాకారులతో అసోసియేషన్ బాధ్యులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మే 18 : క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మానుకోట క్రికెట్ అసోసియేషన్ ఇన్‌చార్జి అజయ్‌సారథిరెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న వేసవి క్రికెట్ క్యాంపులో శిక్షణ పొందుతున్న అండర్-14, అండర్-16 విభాగాల్లో క్రీడాకారులకు శనివారం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో 150 మంది క్రీడాకారులు శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారు విజయ సారథి, అసోసియేషన్ బాధ్యులు కుమార్, తోట వినయ్, రావుల నవీన్‌రెడ్డి, అయిలి సంతోష్, విష్ణు, మాధవ్, అనిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

● నలుగురిపై కేసు నమోదు ● మూడు ద్విచక్రవాహనాలు సీజ్

నెహ్రూసెంటర్, మే 18 : నిషేధిత గుడుంబా, నల్లబెల్లం విక్రయించినా, రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి హెచ్చరించారు. మహబూబాబాద్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఈదులపూసపల్లి, సీతలతండా, వేంనూరు, చిన్నలింగ్యాతండాలోని గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, 500 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేశారు. 360 కిలోల నల్లబెల్లం, 15 కిలోల పటిక, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. దీనికి కారణమైన ధరంసోత్ లక్ష్మణ్, అజ్మీరా ప్రవీణ్, అజ్మీరా నవీన్, బానోత్ అనిల్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో అశోక్‌కుమార్, మధు, యాదగిరి, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నిక

● మానుకోట జిల్లా కోఆర్డినేటర్‌గా మేకల వీరన్న



మహబూబాబాద్ టౌన్, మే 18 : నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్‌గా కేసముద్రంకు చెందిన ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న నియామకమయ్యారు. ఈ మేరకు టీపీసీసీ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ రాష్ట్ర కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్ శనివారం ప్రకటించారు. మే 27న జరిగే నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ జిల్లాల వారీగా కోఆర్డినేటర్లను నియమిం చింది. అందులో మానుకోట జిల్లా కోఆర్డినేటర్లుగా మేకల వీరన్న, ఎస్.నాగేశ్వర్ రావు, తమ్మడపల్లి కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని, తనపై ఎంతో నమ్మకంతో కోఆర్డినేటర్‌గా నియమించిన, అందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి మేకల వీరన్న కృతజ్ఞతలు తెలిపారు.

వీరభద్రుడి సన్నిధిలో జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు

కురవి, మే 18 : కురవి శ్రీవీరభద్రస్వామి దేవాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ శనివారం ప్రత్యేక జరిపారు. తల్లిదండ్రులతో కలిసి ఆలయానికి వచ్చిన ఆయన మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్‌కు ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికారు. ఎస్పీ వెంట ఎస్సై గోపి ఉన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

● హాజరైన ఎమ్మెల్యే మురళీనాయక్



అమినాపురం వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం, మే 18 : మండలంలోని అమినాపురంలో శనివారం రాత్రి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మురళీనాయక్ బ్రహ్మంగారి విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బాణాల నాగరాజు, టీపీసీసీ సభ్యుడు దస్రూనాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, రావుల మురళి, దామెరకొండ ప్రవీణ్‌కుమార్, సామ సుధాకర్‌రెడ్డి, గుగ్గిళ్ల బ్రహ్మాచారి, తంగెళ్లపల్లి కృష్ణమూర్తి, తుమ్మనపల్లి వెంకట్రాంనర్సయ్య, మహేశ్వరం వేణుమాధవ్, బాణాల రమేష్, గుగ్గిళ్ల చంద్రయ్య, పాల్గొన్నారు.

● పెద్దవంగర : మండల కేంద్రంతో పాటు ఉప్పరగూడెంలో జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 331 ఆరాధన మహోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ పతాకావిష్కరణ, గణపతి హోమం, పుణ్యాహవచనం స్వామివారికి పూజలతో పాటు ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో దుంపల సమ్మయ్య, నవమోహనాచారి, కవిరాజు, రమేష్, బాబు, ఉపేంద్రచారి, భిక్షం, రత్నాచారి, తేలుకుంట్ల నరేందర్, సోమయ్య, సతీష్, రాము, నరేష్, రాజుకుమార్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

'పాపాలను తొలగించుకోవాలి'

● తొర్రూరు, మే 18 : శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలను శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పాటిమీద గల ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తెల్లవారు జామునుంచే వేద మంత్రాల నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ కమిటీ శాశ్వత అధ్యక్షుడు కల్లూరి నాగేంద్ర చారి మాట్లాడుతూ కలియుగంలో పాప భారం అధికమైనపుడు తాను వీరభోగ వసంత రాయుడుగా జన్మించి ధర్మ స్థాపన గావిస్తానని వీరబ్రహ్మేంద్రం పేర్కొన్నారని తెలిపారు. జగత్ కల్యాణం కోసం యోగ నిద్రా ముద్రితులై భక్తుల నీరాజనాలు స్వీకరిస్తానని వీరబ్రహ్మం పేర్కొన్నారన్నారు. ప్రజలు తమ పాపాలను తొలగించుకోవడానికి దేవాలయాలను ఆశ్రయిస్తారని ఆనాడు వీరబ్రహ్మం కాలజ్ఞానం ద్వారా తెలిపారన్నారు. పూజల అనంతరం మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పూర్ణాచారి, చంద్రశేఖరాచారి, దేవరకొండ కృష్ణప్రసాద్, రామేశ్వరాచారి, సదానంద చారి, వెంకటాచారి, పూర్ణచారి, వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి జయంతి



మానుకోటలో సామూహిక కుంకుమార్చన పూజలు చేస్తున్న మహిళలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మే 18 : జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారంఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీవాసవిమాత జయంతిని పురస్కరించుకొని అర్చకులు తాటిపాముల నర్సింహమూర్తి, దుర్గాప్రసాద్, కౌశిక్‌ల వేదమంత్రోచ్చరణల నడుమ ప్రత్యేక అమ్మవారికి అమృత పాలామృతాభిషేకం, సామూహిక కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేశారు. తొలుత వాసవి మాత జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు చౌడవరపు మోహన్‌రావు, మంజువాణి, ఇమ్మడి రవికుమార్, గీతారాణి, సోమా చంద్రకళ, చౌడవరపు సుధీర్, సుజాత, ప్రమోద్, మాధవి, శ్రీనివాస్, శ్రీరంగం కిషోర్, సుభాషిణి, వేమిశెట్టి మధుసూధన్‌రావు, చౌడవరపు రంగారావు, కనుమర్లపూడి వెంకటేశ్వర్లు, రాము, శ్రీను, శ్రీరామ్, రమణ పాల్గొన్నారు.

● కేసముద్రం : కేసముద్రం శ్రీసీతారామస్వామి మందిరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 45వ వార్షిక శ్రీవాసవిమాత జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు వోలం సత్యనారాయణ పతాకావిష్కరణ చేశారు. అనంతరం మహిళలు సమూహిక కుంకుమార్చన, విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తొనుపునూరి వెంకటేశ్వర్లు, మంచెన శ్రీనివాస్, చిల్లంచర్ల సతీష్, బిజ్జాల ప్రభాకర్, తేరాల సమ్మయ్య, బచ్చు లక్ష్మీనారాయణ, మదూరి దినేష్, మాలె రవి, వోలం చంద్రశేఖర్, శ్రీరాం చంద్రన్‌కుమార్, వోమ సంతోష్ పాల్గొన్నారు.


● తొర్రూరు : శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు తొర్రూరులోని సారంగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న వాసవీ మాత ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్యులు తెల్లవారు జామునుంచే వాసవీ మాతకు అర్చన, అభిషేకాలు, మహిళలు ప్రత్యేకంగా కుంకుమ పూజ నిర్వహించారు. సహస్రనామార్చన, లక్ష పుష్పార్చన చేపట్టి భక్తులందరికి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం 1000 మందికి మహాన్నదానం చేశారు. సాయంత్రం మహిళలు అమ్మవారికి వడిబియ్యం, కోలాటాలతో పట్టణంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చలువాది సత్యనారాయణ, చాంబర్ అధ్యక్షుడు మచ్చ సురేష్, కమిటీ నిర్వాహకులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

'కూలీలకు పని దినాలు కల్పించాలి'

మరిపెడ రూరల్, మే 18 : ఉపాధిహామీ పథకం పని దినాలు కల్పించాలంటూ లూనవత్ తండా జీపీలో ఉపాధి హామీ కూలీలు శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటమల్లు కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు కాగా, అతను సెలవు పెట్టారన్నారు. ఒకవారం పనిదినాలు అయిపోయిన తర్వాత మరో వారం పనిదినాలు కల్పించాలని అడిగినా పని దినాలు కల్పించడం లేదన్నారు. అంతేకాక మేట్ లూనవత్ వెంకన్న మస్టర్లను తన దగ్గరే ఉంచుకుని తనకు అనుకూలత కూలీలకే ఇష్టానుసారంగా పని కల్పిస్తున్నట్లు వారు ఆరోపించారు. రెగ్యూలర్ ఎఫ్ఏను నియమించి కూలీలందరికీ పని కల్పించాలని కోరారు.

ఉచిత న్యాయసేవలను వినియోగించుకోవాలి

● తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరిత



పెద్దవంగరలో మాట్లాడుతున్న సరిత

పెద్దవంగర, మే 18 : గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత న్యాయసేవ, సలహాలను సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరిత సూచించారు. శనివారం మండల కేంద్రంతో పాటు వడ్డెకొత్తపల్లి లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి ఎస్సై బానోతు మహేష్, తొర్రూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్‌రాజుతో కలిసి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయం అందరికీ సమానమేనని, ధనిక, పేద, కులం, మతం, అనే తేడాలులేవని తెలిపారు. న్యాయ సేవధికార చట్టం పేదలకు, బాలలకు మహిళలకు కల్పిస్తున్న ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. యుక్తవయస్సు వచ్చేవరకు వివాహాలు చేయవద్దన్నారు. బాల్యవివాహాలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గ్రామాల్లో ఎవరైన బాల్య వివాహాలు, చట్టాలకు విరుద్ధంగా పని చేసినా వెంటనే 100 డయల్, 1098 సమాచారం అందించాలని తెలిపారు. బార్ అసోసియేషన్ సభ్యులు రామకృష్ణ, వెంకన్న, మురళి, నాయకులు ఎన్.ప్రవీణ్‌రావు, శ్రీనివాస్, మల్లికార్జునాచారి, లింగమూర్తి, రాందయాకర్‌రెడ్డి, మల్లేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పంబారట్టు కోసం వేదిక నిర్మాణ పనులు ప్రారంభం

కేసముద్రం, మే 18 : కేసముద్రం విలేజి పెద్దచెరువులో శనివారం మిల్లర్ల సహకారంతో అయ్యప్పస్వామి పంబారట్టు కార్యక్రమం నిర్వహణ కోసం శాశ్వత వేదిక నిర్మాణ పనులను స్థానిక దేవాలయ ప్రధాన తంత్రి విష్ణు నారాయణపొట్టి ప్రారంభించారు. ఆలయ కమిటీ బాధ్యులు వేం చంద్రశేఖర్, పొలెపల్లి యాకూబ్‌రెడ్డి, బోగోజు నాగేశ్వరాచారి, పొలెపల్లి వెంకట్‌రెడ్డి, గాంతి వెంకట్‌రెడ్డి, తరాల సంపత్, కొత్తపల్లి శేఖర్, రావుల శ్రీనాథ్‌రెడ్డి, సంకెపల్లి జనార్ధన్‌రెడ్డి, మాసాడి శ్రీను పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

కేసముద్రం, మే 18 : జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు నిర్వహించే చోట కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. మండలంలోని అమినాపురంలో శనివారం ఉపాధి హామీ కూలీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూలీలకు కనీసం తాగునీరు, నీడ కోసం టెంటు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో లేకుండా పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. పార్టీ గ్రామశాఖ కార్యదర్శి దాసరి లింగస్వామి, రంజిత్, వెంకటయ్య, సత్యం, అశోక్, ఉపేందర్ పాల్గొన్నారు.

వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కేసముద్రం, మే 18 : అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శివ్వారపు శ్రీధర్ డిమాండ్ చేశారు. కేసముద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గిడ్డంగులను నిర్మించాలని, పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు. వర్షంతో తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

పశు వైద్యాశాల ఆకస్మిక తనిఖీ

చిన్నగూడూరు, మే 18 : మండల కేంద్రంలోని పశు వైద్యాశాలను శనివారం జిల్లా వెటర్నరీ, పశుసంవర్ధక అధికారి సుధాకర్ ఆకస్మిక తనిఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షాల వలన పశువుల మేత తడిసి, ఎండడం వలన బ్యాక్టీరియా చేరి పశువులలో వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందునా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైద్య పరికరాలలో సమస్య ఉంటే వాటిని సిద్ధం చేసుకొని, వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. త్వరలో మండల కేంద్రంలో పశువైద్య మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల వైద్యాధికారి లక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

నవజాత శిశువు మృతి

● వైద్యుల నిర్లక్ష్యమేనంటూ పోలీసులకు ఫిర్యాదు

● వర్ధన్నపేట ప్రభుత్వాస్పత్రిలో ఘటన

● బాధిత కుటుంబానిది మహబూబాబాద్ జిల్లా గుండెపుడి



మృతిచెందిన నవజాత శిశువు

వర్ధన్నపేట రూరల్ (వరంగల్ రూరల్ జిల్లా), మే 18 : వర్ధన్నపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రంలో వైద్యుల నిర్లక్ష్యంతో నవజాత శిశువు మృతిచెందిన సం ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసిన కథనం ప్రకారం.

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడికు చెందిన కసిరెడ్డి నరేష్‌రెడ్డి, బేబి (శ్రీజ)లకు ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి మొదట కుమారుడు కలగగా, రెండోసారి గర్భవతి కాగా డెలివరీ నిమిత్తం ఈనెల 16న వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. గతంలో రెండుసార్లు చెకప్ కోసం తీసుకు రాగా తల్లి, కడుపులో బిడ్డ క్షేమంగానే ఉన్నారని వైద్యులు నిర్ధారించారు. నొప్పులు (9నెలలు)వస్తున్న నేపథ్యంలో ఆస్పత్రిలో అడ్మిట్ చేయాలని చెప్పడంతో, వైద్యుల సూచనల మేరకు ఆస్పత్రిలోనే ఉన్నారు. మరుసటి రోజు 17న మధ్యాహ్నం సమ యంలో విపరీతంగా నొప్పులు రావడంతో డ్యూటీలో ఉన్న గైనకాలజిస్టు డాక్టర్ మానసరెడ్డిని ఆపరేషన్ చేయాలని ప్రాధేయపడ్డారు. కానీ, ఆమె నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి ఆస్పత్రి నుంచి వెళ్లిపోయింది. దీంతో స్టాఫ్‌నర్సు సునీత, ఏఎన్ఎం సుభద్రలు నొప్పులతో బాధపడుతున్న బేబి (శ్రీజ)ను ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి నార్మల్ డెలివరీ చేశారు. డెలివరీ చేసిన అనంతరం మగ శిశువు జన్మించాడని చెప్పి, కుటుంబసభ్యులకు చెప్పకుండానే వేరే అంబులెన్సులో సీరియస్‌గా ఉందంటూ సిబ్బంది వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం నవజాత శిశువు మృతిచెందినట్లుగా అక్కడి వైద్యులు తెలిపారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలోని వైద్యురాలు మానసరెడ్డి, సిబ్బంది నిర్లక్ష్యం కారణం గానే శిశువు మృతి చెందాడని, వారిపై చర్యలు తీసుకోవాలని కసిరెడ్డి నరేష్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నారు.

మరిపెడలో బైక్‌ను ఢీకొట్టిన కారు

● గాయపడ్డ పంచాయతీ కార్యదర్శులు

మరిపెడ, మే 18 : మరిపెడ మునిసిపల్ కేంద్రం పరిధి రాయల్ సురేంద్ర వెంచర్ దగ్గర శనివారం రాత్రి గుర్తుతెలియని కారు బైక్‌ను ఢీకొట్టడంతో చిల్లంచర్ల, తాళ్లఊకల్ పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, రామోజీలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. చిల్లంచర్ల, తాళ్లఊకల్ నుంచి పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, రామోజీలు బైక్‌పై మరిపెడ బంగ్లాకు వస్తుండగా ఆర్ఎస్ వెంచర్ సమీపంలో మరిపెడబంగ్లా నుంచి సూర్యాపేట వెళ్తున్న గుర్తు తెలియని కారు ఆ బైక్‌ను ఢీకొంది. దీంతో కార్యదర్శులిద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. మరిపెడ మునిసిపల్ సిబ్బంది గణేశ్ తదితరులు గాయపడ్డ కార్యదర్శులను గుర్తించి 108 వాహనం ద్వారా మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రాథమిక వైద్య చికిత్సలు జరిపి మెరుగైన వైద్యం కోసం వరంగల్ లేదా ఖమ్మం ఎంజీఎం ఆస్పత్రులకు తీసుకెళ్లాలని బంధువులకు సూచించారు. మరిపెడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. తప్పించుకొని వెళ్లిన కారు కోసం అన్వేషిస్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి

● ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



మాట్లాడుతున్న కోరం కనకయ్య

బయ్యారం, మే 18 : నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించి, కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పట్టభద్రులకు పిలుపునిచ్చారు. బయ్యారంలో శనివారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ స్వార్థపూరిత, అహం కార ధోరణి వల్లే నల్గొండ, వరంగల్, ఖమ్మం నియోజకర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక వచ్చిం దన్నారు. బీఆర్ఎస్ మోసపూర్తి వాగ్దానాలతో పదేళ్ల పాటు అధికారం చేపట్టి ప్రజలకు మొండిచెయ్యి చూపిందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఎలాగైతే గద్దె దింపినారో.. అలాగే ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ అభ్యర్థికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తీన్మార్ మల్లన్న గెలిస్తే నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైతే కలిసి కట్టుగా పని చేశారో.. అదే స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పనిచేసి మల్లన్న విజయానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంబాల ముసలయ్యతో పాటు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లారీని వెనుక నుంచి ఢీ కొట్టిన బొలేరో

సీరోలు, మే 18 : లారీని వెనుక నుంచి బొలేరో ఢీకొట్టిన సంఘటన చింతపల్లిలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంగ్రామంలోని బొడ్రాయి సెంటర్ ప్రధాన రహదారిపై మరిపెడ నుంచి మహబూబాబాద్ వైపు వెళ్తున్న కంబైన్ లారీని వెనుక నుంచి టాటా ఎస్ బొలేరో వాహనం ఢీ కొట్టిందని తెలిపారు. లారీని వెనుక నుంచి బొలేరో ఢీ కొట్టడం వలన ఎలాంటి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు.

మద్యం సేవించి వాహనాలను నడుపవద్దు

తొర్రూరు, మే 18 : ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని తొర్రూరు అదనపు ఎస్సై రాజు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేప్పుడు డ్రైవింగ్ లైసెన్సు, ఆర్‌సీ, ఇన్సూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీల్లో సిబ్బంది తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

'మరో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి'

గార్ల మే 18 : ప్రజలకు అవసరాలకు అనుగుణంగా గార్లలో అదనపు ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి తహసీల్దార్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుంచి వచ్చే పేదలకు ఒక్కటే ఆధార్‌సెంటర్ ఉండడంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. భూక్యా హరినాయక్, వంగూరి వెంకటేశ్వర్లు, భాగం లోకేశ్వరరావు, జె.సత్యం, కె.రామకృష్ణ, వీరభద్రం పాల్గొన్నారు.